# పోడు పట్టాలు కేసీఆర్‌తోనే సాధ్యం



భీమ్‌గల్‌లో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- మానాల గ్రామాభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేశాం
- మానాల గ్రామం, తండాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం
- భీమ్‌గల్‌లో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ భవన నిర్మాణానికి భూమిపూజ

కమ్మర్‌పల్లి/భీమ్‌గల్, అక్టోబర్ 5 : నియోజకవర్గానికి చివరి గ్రామమైన మానాల అంటే తనకు సొంత గ్రామంతో సమానమని, ఇక్కడి తండా ప్రజల కల్మశం లేని ప్రేమ తనకు ఇష్టమమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఈ రోజు మానాల గిరిజన ప్రజల 762 కుటుంబాలకు 1750 ఎకరాల పోడు పట్టాలు పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇక నుంచి మీ భూములకు మీరే రా రాజులు అని గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఇది మరెవ్వరితోనూ సాధ్యపడదని మంత్రి స్పష్టం చేశారు. బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామం, తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం, పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో గురువారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తండా వాసులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. మంత్రితో సేవాలాల్ మహరాజ్ పూజ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లంబాడాలు అంటే తనకు అత్యంత ఇష్టమన్నారు. వారు అబద్ధాలు ఆడరన్నారు. ఒక్క ఊరి కోసం వంద కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరిగాయని, మానాల ప్రజలను అంతా తన కుటుంబ సభ్యులలాగే చూశానని చెప్పారు. పార్టీ ఎన్నడూ చూడలేని.. ఏ పని కోసం కూడా ఎప్పుడూ తిప్పించుకోలేదన్నారు. మీ జేబు నుంచి రూపాయి ఖర్చు కానివ్వలేదన్నారు. మానాల గ్రామంలో 11 కులాలకు సంఘ భవనాలకు తీజ్, సేవాలాల్ భవనాలు రూ.67 లక్షలు, రూ.60 లక్షలు ఇతర సంఘ భవనాలకు ఇచ్చామని మొత్తం ఒక్క గ్రామంలోనే రూ.1.27 కోట్ల సంఘ భవనాలకు నిధులు ఇచ్చామని చెప్పారు. 16 తండాలుంటే 4 గ్రామపంచాయతీలు అధికారులు ప్రపోజల్ చేస్తే గిరిజన ప్రజల అభీష్టం మేరకు తాను 8 గ్రామపంచాయతీలు చేయించానన్నారు. తీజ్ పండుగకు మహిళకు తీజ్ భవనాలు/ సేవాలాల్ భవనం ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే ఇచ్చాం. రాష్ట్రంలో ఇట్లా ఎక్కడా లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు వచ్చి అయోమయంలో పడేసే మాటలు చెబుతారని.. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసపు మాటలు నమ్మొద్దని కోరారు. మీ కండ్ల ముందు కనిపిస్తున్నదే వాస్తవమని.. అదే నమ్మాలన్నారు. గృహలక్ష్మి పథకం ఇప్పుడు కొంతమందికి.. వచ్చే సారి మిగిలిన వారికి ఇస్తామని, అర్హులై పెన్షన్లు రాని వారికి కూడా ఇస్తామని హామీనిచ్చారు. మీలో ఒక్కడిగా మీ స్వంత అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. గిరిజన ప్రజల చిరకాల కోరికలను సీఎం కేసీఆర్ దయతో నెరవేర్చానన్నారు. మానాలగ్రామ, తండాల ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కు, తనకు ఎప్పుడూ ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిపై ముఖ్యంగా యువత ఆలోచన చేయాలని కోరారు. అనంతరం హనుమాన్ తండా గొర్రె గుండం రోడ్డు పనులకు రూ.1.12 కోట్లతో శంకుస్థాపన, మానాల రుద్రాంగి రోడ్డుపై తాతమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.2.20 శంకుస్థాపన చేశారు. పలు కులసంఘ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి, ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన దేగావత్ తండా గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం భీమ్‌గల్ పట్టణంలో రూ.2.80 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతాసురేందర్, ఎంపీపీ చౌట్‌పల్లి రవి, జడ్పీటీసీ రవి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మొయిజ్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణ్‌వీర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

- ఆత్మగౌరవానికి ప్రతీకలు కుల సంఘాలు
- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా
- నగరంలో అభివృద్ధి పనుల ప్రారంభం

ఖలీల్‌వాడి, అక్టోబర్ 5 : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని ఇంద్రాపూర్‌లో నగర యాదవ సంఘం కమ్యూనిటీ హాల్, వినాయక్‌నగర్‌లో కుర్మ సంఘ కమ్యూనిటీహాల్, వంజరి సంఘం కమ్యూనిటీ హాల్, గురుద్వారా వద్ద సిక్కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కులవృత్తులకు మళ్లీ జీవం పోశారన్నారు. నగరంలో కులమతాలకతీతంగా అభివృద్ధి జరుగుతుందని, ఒకవైపు జిల్లా అభివృద్ధి మరోవైపు కులసంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని, ఆత్మగౌరవానికి ప్రతీకగా కులసంఘాల భవనాలు నిర్మిస్తున్నామన్నారు. 25 కిలోమీటర్ల మేర సెంటర్ మీడియాన్ లైట్లు ఏర్పాటు చేశామని, ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో మినీట్యాంక్‌బండ్ నిర్మించామని, యువతకు ఉపాధి కల్పించడానికి ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం రూ. కోటితో ప్రెస్‌క్లబ్ భవనానికి, రూ. 3 కోట్లతో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మేయర్ నీతూ కిరణ్, సుజీత్‌సింగ్ ఠాకూర్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలుపడంతో అంగన్‌వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భీమ్‌గల్‌లో సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు.

-భీమ్‌గల్,అక్టోబర్ 5

# ప్రజల కోసం జీతగాడిలా పని చేస్తా

- కాంగ్రెస్, బీజేపీ నేతలకు అభివృద్ధి అంటే కండ్లమంట
- వాళ్లను నమ్మి ఓటేస్తే మిమ్మల్ని కాటేస్తారు..
- 'నమస్తే నవనాథపురం'లో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నందిపేట్, అక్టోబర్ 5 : 'నాది అభివృద్ధి, సంక్షేమవాదం. ఆర్మూర్ నియోజకవర్గ డెవలప్‌మెంట్ నా సెంటిమెంట్. నా నియోజకవర్గ ప్రజల కోసం ప్రాణదానికైనా సిద్ధం, సిద్ధుల గుట్ట శివయ్య సాక్షిగా చెబుతున్న జీవితాంతం మీకోసం జీతగాడిలా పని చేస్తానని' పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నమస్తే నవనాథపురంలో భా గంగా గురువారం నందిపేట్ మండలం బాద్గుణ గ్రామంలో 'ప్రజాశీర్వాద యాత్ర' నిర్వహించారు. గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన ప్రతిఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ ప్రజల యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోకి వస్తున్న సమయంలో సురేశ్, చిన్నగంగారెడ్డి, శైలజ, ముత్యం, శంకర్, ఎర్రక్క తదితర వికలాంగులు తారసపడి ఎక్కడికి పోతున్నారు సార్ అని అడిగింగ్రు మీ ఊరికే పోయి నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై చెప్పి మూడోసారి కూడా నాకే ఓటేయమని అర్థించడానికి వెళుతున్నానని చెప్పారు. 'ఎందుకు సార్ మీకనవసర శ్రమ కేసీఆర్ మా వికలాంగుల పట్ల దేవుడు. ఆయన ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్య త మాపై' ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసరా పింఛన్లు, రైతుబంధు, షాదీముబారక్, రైతుబీమా వంటి పథకాలతో ప్రతి ఒక్కరికి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. గృహలక్ష్మి ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షల చొప్పున మంజూరు చేయబోతున్నామని, బీసీ వర్గానికి చెందిన 15 కుల వృత్తుల వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక చేయూతనందిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల కు అభివృద్ధి అంటే కండ్ల మంట, వాళ్లు ఓట్ల కోసం వచ్చే దసరా వేషగాళ్ల సంక్రాంతి గంగిరెద్దులు, కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటేస్తే మిమ్మల్ని కాటేస్తాయన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని.. తాను హ్యాట్రిక్ సాధించి తీరుతానని జీవన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. బాద్గుణలో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిత్యం తర్ఫీదు పొందేలా యువకులను ప్రోత్సహించేందుకు వారికి ఎమ్మెల్యే క్రికెట్ కిట్లు ఇచ్చారు.



మాక్లూర్ మండలం గుత్ప, ఆల్వాపూర్ గ్రామాలకు చెందిన పలువురు గురువారం యాదాద్రి దర్శనానికి తరలివెళ్లారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తన సొంత ఖర్చులతో మూడు బస్సులను ఏర్పాటు చేశారు.

–ఆర్మూర్/మాక్లూర్, అక్టోబర్5